# ఆధ్యాత్మిక లక్ష్యసాధన

కే.సి.నారాయణ.

ఎండ దేశంలోని కలుగు ఆధ్యాత్మిక స్థితులను గురించి ఇంతవరకు తెలుసు కొన్నాము. సచ్చిదానందస్థితిని అనుభవిస్తూ మన ఆత్మ శరీర తత్వాన్ని దర్శించుకొన్నాము. కాని యింకా ఏదోమిగిలిందనే భావం వెన్నాడుతూనేయుంది. ఈ జన్మకు కారణమవగతం కాలేదు. మూలం ఏది అనే ప్రశ్న యింకా మిగిలంది. ఈ ఆత్మకు కారణం ఏదో లియలేదు. ఈ మానవ జన్మకు వెనక గల అర్థం కూడా పరిపూర్ణంగా అవగతం కాలేదు.

ఆదిలోనే నిర్ణయించుకొన్న గమ్యమయిన శాశ్వత సత్వ ప్రాప్తి మనలను సచ్చిదానంద స్థితితో ఆగిపోవడానికి అనుమతించదు. గురువుగారి అపారకృప వలన మన యాత్ర కొనసాగుతుంది. గమ్య నిర్ణయం చాలా ముఖ్యమని పదే పదే చెప్పటము దాని ఆవశ్యకత తెలియచేయలనే.. స్థూల,ప్రాణ,సూక్ష్మ, మానసిక శరీరాలలో నిద్రకు లోబడి యుండి వారు ఆత్మ శరీరం చేరినప్పుడు నిద్రకు దూరమవుతాడని యింతకు ముందే గమనించాము. చైతన్యమనేది అట్టి సాధకుని సహజ లక్షణం. నిద్ర స్థౌల్యం వీడని స్థితి. చైతన్యం నిద్రనెరుగదు. అంటే వారికి నిద్ర అవసరములేదని కాదు. శరీరమున్నంత వరకు ఎంతో కొంత నిద్ర యుంటుంది. కాని మొద్దు నిద్రగా యుండదు. కలలు నిద్రకాలమంతా వుంటుదనేయన్నా అతిశయొక్తి కాదు. ఆ కలలు వ్య క్తి గతములుగాక మనకు ఎటువంటి సంబంధము లేనివై యుండడము పలు సాధకుల అనుభవము. చైతన్యం అవిభాజ్యం. చైతన్యంలో సదాయుంటూ యోగనిద్రలో యుండడము పరమపురుషుల లక్షణం. ఇక్కడ ఎరుకకు రాని విషమంటూ లేదు.

ఆత్మ చైతన్యం పొందడమే బుద్ధిత్వసిద్ధి.ఆత్మ చైతన్యం పొందిన వ్య క్తి కంతా తన నిర్వాకమేనన్న స్ప్రుహ యుంటుంది. ఈ శరీరం పొందే వరకు మానవ ప్రయత్నం వల్ల ఏదీ జరగడంలేదనీ, మనం నిమిత్త మాత్రులమనే భావన ప్రభలంగా యుంటుంది. అందు వలన భక్తి, శరణాగతి వంటి స్థితులు కలిగియుండడం సులభం. చైతన్యం యిక్కడ రూపమై అంతటా వ్యాపించి యుండడం వలన అంతా తన ఆధిపత్యానికి లోబడి యుంటుందనే స్ప్రుహ యుంటుంది. అంటే కర్తృత్వ భావన ఇక్కడ

పరిపక్వ మైయుంటుంది. ఇంత వరకు నిమిత్తమాత్రులుగా వున్నా ఇప్పుడు స్వయిఛ్ఛతో, స్వసంకల్పముతో అన్నిపనులను నిర్వహించగల ప్రజ్ఞ అలవడుతుంది. సంకల్ప శక్తి పరిపూర్ణంగా కలుగుతుంది. సంకల్ప బలం కలిగిన తర్వాత అపజయం కలుగదు. దీని విషయమై మన పూజ్య బాబూజీగారు మనలను Special Will పెంచుకోమని ప్రోత్సహించారు. ఇఛ్ఛాశక్తి కలిగియుండి సతతమూ సచ్ఛిదానందగతుడయిన వ్యక్తి యాత్ర ముందుకు సాగడం సులభము గాదు. ఇచ్చట అహంకారానికి తావు లేదు. చైతన్యం అహంకారాతీతం. ఆత్మ శరీరం కలిగినప్పుడు నేననే భావన లయించి నశించి పోతుంది. అదియుకాక శరీరం ఆత్మానంద అనుభవానికి అవసరమనిపించదు. ఇది మన అభ్యాసీ గణంలో అందరికీ అనుభవమే ఐనా, అంతగా అవగతంకాని విశేషం. ఇదంతా సఛ్ఛిదానంద స్వరూపలక్షణ వైభవము. సద్గురు కృపానురాగములవలన ఈ ఆనంద పరిధులను దాట గలవారు ధన్యులే. శరీరావసరం తప్పింది గాన వీరు తిరిగి జన్మించాలనే కోరిక వదులుకొంటారు. ఓ విధంగా వీరు శరీరం పట్ల నిర్లక్ష్యం చూపుతుంటారు. ఇదో తరహా బంధ విముక్తి. ఆత్మ జ్ఞానం కలుగగనే సాధన కుంటుబడుతుందనేది సూక్ష్మత గలిగిన సాధకులెరుగుదురు. ప్రశిక్షకులవద్ద ప్రాణాహుతి పొందాలన్న అవసరాన్ని కూడా యిది మరపిస్తుంది. ఆనందపుటంచులు ఎల్లలెరుగవు.

మన గమ్యనిర్ణయం ఆనందమైతే యింతే సంగతులు. అంతా క్షేమం. అలా కాక సత్యాన్వేషణ మన గమ్యమయితే మన ప్రస్థానం ముందుకు సాగుతుంది. గురువు గారి కృపతో యని చెప్పనవసరం లేదు. అది లేనిదే యింక ఏమీ కాదు. ఆత్మానందంలో మునిగి పోవడాన్ని తప్పించే సద్గురు దొరకడం దుర్లభం. ఆత్మ సంకల్ప వైభవాన్ని సృష్టికి సాను కూలంగా మరల్చగలిగినపుడే, ఆత్మ శరీరాన్ని దాటి ముందుకు పయనం సాగించడము వీలవుతుంది. ఇఛ్ఛ వేరు సంకల్పం వేరు. సంకల్పం పరార్ధమయినపుడు దైవకార్యం జరుగుతుంది. అదే స్వార్ధపరమయితే అసురమవుతుంది. అసురులూ ఆత్మ శరీరందాటి బ్రహ్మాండగతులయినారన్నది మన సాంప్రదాయం. అట్టి వారికి సద్గురువుల సహాయముండదు. పరసేవేపరాయణత్వంలోనూ ముఖ్యంగా భాగవత సేవా పరాయణత్వాన్ని, సర్వత్రా సుఖంగోరే గుణమునూ, సదా సర్వలోకాల్లోనూ మంచి జరగాలనే సఛ్ఛింతన గలిగిన వారికి సద్గురువుల ఆశ్రయం భగవదేఛ్ఛతో కలుగుతుంది.

విశుద్ధమయిన ఆత్మ శరీరం ఆనందంలో లయించిన తర్వాత గురు సంకల్ప బలంతో బ్రహ్మాండపుటంచులను చేరుకొంటుంది. విశుద్ధము తర్వాత ఆజ్ఞా చక్రమనే వారి అజ్ఞానాన్ని తెలియచెపుతూ మన పూజ్యబాబూజీ గారు ఆజ్ఞాచక్రమునకు ముందుండే 6 వ గ్రంధి గురించి చెపుతారు. (సశేషం)

6వ గ్రంధి చేరిన వారికి పునర్జన్మయుండదు అని పూజ్య బాబూజీ చెపుతారు. ఎందువలన? పిండదేశములో యున్నజీవికి కోర్కెలు, ఆశలు సహజం. ఆత్మ శరీరానికి అవధులుంటాయి. అది, బుద్ధి, మనస్సు, అహంకారం మరియు చిత్యొక్క సమ్మేళణం కనుక,సహజంగానే వాటి వికారాలకు లోబడి యుంటూ, తన పరిమితులలోపలే సంచరిస్తూయుంటుంది. దానికి జీవనపునరావృత్తి సహజం. నేను,నాది, మనము,మనది యనే భావాలున్నంతవరకు జీవి బంధములోయున్నట్లే. కోర్కెలవలయంలో యున్న జీవిపునరాగమనాన్ని తప్పుకోలేదు. అయితే ఆత్మశరీరపు అంచులను అధిగమించిన చైతన్యము బంధవిముక్తి పొందినదికాన పునర్జన్మకు నోచుకోదు. హృదయములోని U స్థాయికి ఎదిగిన జీవి, సత్యము, అహింస,ఆస్తేయము, అపరిగ్రహము మరియు బ్రహ్మచర్యములు పాటించుచూ దైవీక గుణ సంపత్తులగు, ప్రేమ,దయ,కరుణ, క్షమాదిగుణములు కలిగియుంటాడనే విషయమును పిండదేశముగురించి ముచ్చటించినపుడు గమనించాము. బ్రహ్మాండగతమయిన చైతన్యము సత్యము స్థానమున ఋతమునూ, అహింస స్దానమున జగత్కళ్యాణమునూ, సర్వేశుని సమవర్తిత్వము, ఆదేశములతో సమ్మిళతమయి వ్యక్తిగతభావములకతీతంగా,సర్వవేళ సర్వావస్థలందూ స్వాతంత్ర్యమనుభవస్తూయుండడము జరుగుతుంది. అట్టివారు జీవుల సుఖదుఃఖాలను సమవర్తియొక్కఆదేశములుగానే పరిగణిస్తారు.ఇట్టి మనః ప్రవృత్తిగనవారు భగవదాజ్ఞను తు.చ. తప్పక పాటిస్తారు. ఇంతకు ముందేగమనించినట్లు వీరి సంకల్పబలము పెరిగియేయుంటుంది. దానిని భగవత్కార్యమునకు వినియోగించుకొనడము పూజ్య బాబూజీ గారికి వీరియెడలగల అపారకృప. నిజమయిన భగవత్కైంకర్యములో తన, పర భేధములుండవు. ఆదేశములు వస్తున్నా, వాటిని శ్రద్ధతో పాటిస్తున్నా అవి ఎక్కడనుంచి వస్తున్నాయో తెలియనందున దాని మూలమెరుగ తహ తహ, ఆరాటము అంతకంతకూ పెరుగుతూనే యుంటుంది.(Restlessness) రాజప్రాసాదములోనేయున్నా రాజు కానని స్థితి. అంతా వెలుగే. అంతా బయలే. అయితే

అసలు మూలమేదో తెలియదు. ఆనందానికి కొదవలేదు, ఆరాటానికీ కొదవలేదు. మనం ఏదో సంధ్యగతిలో యున్నామనే ఎఱుక మాత్రం యుంటుంది. పరిశీలనతో మనం ఒక సుడిలోయున్నామని స్ఫురిస్తుంది. పైనుంచి వచ్చేధార సుళ్ళుతిరిగుతూ, చైతన్యం వ్యక్తిగతంకావడం అవగతమవుతుంది. సరస్వతీ ధామంలో కలిగిన భావస్వరూప చైతన్యం ఘనీభవించడం ఎఱుకకువస్తుంది. బుద్ధి, మనస్సు వ్యక్తిగతమవుతుంది. సంస్కారఫల బలము త్రిగుణాత్మకమయి పాయలు కట్టడమవగతమవుతుంది. విస్మయానికి అంతువుండదు.